PARVATHANENI BRAHMAYYA SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE Issue :: Feb & Mar 2024

# Newsletter

**Inside**
- Editor's view point
- Departmental Events
- Achievements
- NSS Activities


# EMBLAZON

**ALL ABOUT THE COLLEGE** EXCLUSIVE NEWS

**Explore Your Passion and Define Your Own Future!**

**At P.B. Siddhartha College of Arts & Science, our pioneering academic programs have been designed to propel students into their careers. Our unique educational approach provides students with the necessary job skills, tactical experience through internships, and extracurricular activities make students tomorrow's pioneers. students immerse themselves in a transformative, career-focused education. Explore our programs, and find your major and minor.**

## 49th College Anniversary












**49th College Annual day** celebration brings festive look!

College Annual Day is one of the mega events of the college, sparks up the creative talents of the students who are very meticulously frame the theme and the splendid cultural programmes captivated the audience by their mellifluous performance. On this day students with academic excellence are felicitated. The evening is well spent with the designated Guest of Honour, members of the management, parents, faculty and alumni.



Dear Valued Colleagues,
A major decision was taken with respect to accreditation process during this month. To transform the accreditation system and make it more inclusive, the National Assessment and Accreditation Council (NAAC) has announced a binary accreditation system for Higher Education Institutions (HEIs), following which they Will be categorized as either ' accredited' or ‘not accredited’. The new system will do away with C level category, which discouraged several HEIs from applying for accreditation. The new binary accreditation norm will discard the discriminatory grading by giving a broader perspective. Additionally, HEIs will be assessed based on a Maturity-Based Graded Accreditation (MBGA) system (comprising levels 1 to 5), under which levels 1 to 4 will signify Institutions of National Excellence, while level 5 will denote Institutions of Global Excellence for Multi-Disciplinary Research and Education. Experts believe that the current accreditation system will bring greater transparency in the higher education system and help students make informed Decisions about the institutions where they are likely to seek admission. Under the new norms, the system in which colleges and universities are given grading of A, A+, B, etc., will no longer be permitted. The accreditation process will be implemented in two stages. The binary accreditation system, which is in line with the best practices followed globally, will come into effect in the next four months, while the Maturity-Based Graded Accreditation (levels 1 to 5) will be implemented by December. As per the authorities that the binary accreditation will encourage all institutions to get on board the accreditation process as they will no longer have to worry about getting C grade which was perceived in a negative light. We have to get ready for the new process with renewed zeal.

Truly yours

**Prof. Rajesh C Jampala**
**Dean- Academics**

**Editorial Team:**
Dr. M. Ramesh, Chief Editor
Prof Rajesh C Jampala, Editor
Dr. V. Srinivas, Sub Editor
Y. Triveni, Designer





**ఇండియన్ సర్వర్స్‌తో పీబీ సిద్ధార్థ కళాశాల ఒప్పందం**

వద్దేశ్వరం, సెల్ఐటి న్యూస్:- పీబీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్సెస్ విభాగం వారు విజయవాడకు చెందిన ఇండియన్ సర్వర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలోని ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ సర్వర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యనిర్వహణ అధికారి డి.సాయి సతీష్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం వల్ల పి.బి. సిద్ధార్థ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదివిన విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధస్సులో శిక్షణ ఇచ్చి అనంతరం అర్హులైన వారికి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా కళాశాలలో సాంకేతిక సదస్సులు నిర్వహణ, సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, పాఠ్య ప్రణాళికలు రూపొందించడం, పరిశోధన, నూతన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులు, అధ్యాపకులకు బోధించడం వంటి అంశాల్లో సహాయ, సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు. పి.బి. సిద్ధార్థ కళాశాల వివిధ సంస్థలతో కలిపి పని చేయడానికి తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ సి జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, డిగ్రీ కోర్సుల ఇంచార్జ్ కె.సుధీర్ పాల్గొన్నారు.




Ms. M. Lekhana, I B.Com.(Banking) from our institution has won the Championship trophy as a member of NTR district Women cricket team in the finals of Adudham Andhra Cricket tournament. Congratulations Lekhana on this incredible achievement! We are proud of your hard work and dedication. Wishing you a bright future ahead #womeninsports #cricket champion #hard work pays off.

# DEPARTMENTAL ACTIVITIES

## DEPARTMENT OF COMMERCE

సాక్షి

### రేపు సిద్ధార్థలో ఇన్‌కెండో-2కే24

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): కామర్స్ చదివే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ నెల 21వ తేదీ గురువారం సిద్ధార్థ ఆడిటోరియంలో తమ కళాశాల కామర్స్ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో ఇన్‌కెండో-2కే24 పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు పీబీ సిద్ధార్థ కళాశాల డీన్ రాజేష్ సి.జంపాల తెలిపారు. కళాశాల ఆవరణలోని సెమినార్ హాలులో ఇన్‌కెండో-2కే24 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రాజేష్, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ ఎం.రమేష్, కామర్స్ విభాగాధిపతి నారాయణరావుతో పాటుగా అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మంగళవారం ఆవిష్కరించారు. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు క్విజ్, ఫ్లోర్ క్రాసింగ్, దలాల్ స్ట్రీట్, యాడ్-మాడ్, ఫైనాన్షియల్ అనలిస్ట్, డ్యాన్స్ టూ ట్రిబ్యూట్, మైండ్ ఇట్, ఐపీఎల్, మిస్టర్ అండ్ మిస్ ఇన్‌కెండో-2024 పేరుతో ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామన్నారు. కామర్స్ విభాగాధిపతి కోనా నారాయణరావు మాట్లాడుతూ.. గురువారం ఉదయం 9 గంటల నుంచి సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమానికి అతిథిగా ఆదాయపు పన్ను శాఖ డెప్యూటీ కమిషనర్ డాక్టర్ టి.సవీష్ వర్మ పాల్గొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల్లో కామర్స్ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపుతారన్నారు. పోటీల్లో విజేతలకు గురువారం సాయంత్రం బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని చెప్పారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీన్ రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు

Date: 20/03/2024, Edition: Andhra Pradesh (Andhra Pradesh Main ), Page: 9
Source : https://epaperapp.sakshi.com/














# DEPARTMENT OF PHYSICS

ఈనాడు
epaper.eenadu.net

## 20, 21 తేదీల్లో పీబీ సిద్ధార్థలో కార్యశాల



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న విద్యార్థులు, ప్రిన్సిపల్ రమేష్ తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పీబీ సిద్ధార్థ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ సహకారంతో భౌతిక, రసాయన శాస్త్రాలు, మెటీరియల్ సైన్సెస్‌పై రెండు రోజుల పాటు కార్యశాలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. కళాశాలలో కార్యక్రమ గోడప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్యశాలకు హాజరయ్యే విద్యార్థులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, భౌతికశాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Date : 16/03/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 03

ఈనాడు
epaper.eenadu.net

## నానో టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రస్తుతం నానో టెక్నాలజీ రంగంలో అపార ఉపాధి అవకాశాలున్నాయని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్సెస్ (బెంగళూరు) డైరెక్టర్ బీఎల్‌వీ ప్రసాద్ అన్నారు.



జ్యోతి వెలిగిస్తున్న బీఎల్‌వీ ప్రసాద్, రమేష్, రాజేష్ తదితరులు

పీబీ సిద్ధార్థ కళాశాల భౌతిక, రసాయన శాస్త్రాల ఆధ్వర్యంలో 'భౌతిక, రసాయన, సూక్ష్మ శాస్త్రాల్లో నూతన ఒరవడి' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే కార్యశాల బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన నానో అంటే ఏమిటి? దాని ప్రయోజనాలు, పర్యావరణంపై ప్రభావం, పార్టికల్స్ అభివృద్ధి, వినూత్న అనువర్తనాల తయారీ తదితర అంశాలపై మాట్లాడారు. ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ టాటా నరసింగరావు నానో పార్టికల్స్‌తో బ్యాటరీ పరిమాణం ఎలా తగ్గుతుందో వివరించారు. శాస్త్రవేత్త ఎస్.గోపీనాథ్ పలు అంశాలపై మాట్లాడారు. ప్రిన్సిపల్ మేకా రమేష్, డీన్ రాజేష్ సి.జంపాల, డైరెక్టర్ వేమూరి బాబూరావు, భౌతికశాస్త్ర విభాగాధిపతి ...

Date : 21/03/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

సాక్షి

మ్స్‌పై అవగాహన పెంచుకుని తగు చికిత్స అందించటం ద్వారా డౌన్‌సిండ్రోమ్ పిల్లలు కూడా మెరు ... దిన్నారులు వారి తల్లిదండ్రులను ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు.

## సైన్స్ వల్లనే మనిషికి సౌకర్యాలు

- సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ బీఎల్‌వీ ప్రసాద్
- సిద్ధార్థలో ముగిసిన ఫిజిక్స్, కెమిస్ట్రీ మెటీరియల్ సైన్స్ ఎమర్జింగ్ ట్రెండ్స్ సదస్సు



మాట్లాడుతున్న బీఎల్‌వీ ప్రసాద్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ప్రస్తుతం మనిషి అనుభవిస్తున్న సౌకర్యాలు అన్నీ సైన్స్ ప్రసాదించిన కానుకలేనని బెంగళూరులోని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ బీఎల్‌వీ ప్రసాద్ అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల ఆవరణలోని వెబినార్ హాలులో సిద్ధార్థ కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ మెటీరియల్ సైన్స్ ఎమర్జింగ్ ట్రెండ్స్ అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు గురువారం సాయంత్రంతో ముగిసింది. ఈ సదస్సులో ప్రసాద్ మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి నిద్రించే వరకు ప్రతి పని సైన్స్‌తో ముడిపడి ఉంటుందన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అశోక్ కె.గంగూలీ మాట్లాడుతూ విదేశాల్లో మంచి విశ్వవిద్యాలయాల్లో చదువుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ప్రొఫెసర్ టీవీఆర్ బాబా మాట్లాడుతూ నానో టెక్నాలజీ వల్ల మనిషి జీవనం చాలా సౌకర్యవంతంగా మారిందన్నారు. సిద్ధార్థ అకాడమీ అకడమిక్ సలహాదారుడు ప్రొఫెసర్ కేవీఆర్ మోహనరావు మాట్లాడుతూ తమ కళాశాలలో ఇలాంటి సదస్సు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కళాశాల డీన్ రాజేష్ సి.జంపాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## Siddhartha College hosts meet on nanotech

**The Hindu Bureau**
VIJAYAWADA

Nanoparticles can exhibit significantly different physical and chemical properties to their larger material counterparts, said B.L.V. Prasad, Director, Centre for Nano and Soft Matter Sciences.

Speaking at a workshop on 'Physics, Chemistry and Material Sciences- Emerging Trends' organised by the Department of Physics in Siddhartha College of Arts and Science on Wednesday, he delved into how a nanoparticle is synthesised, its benefits and impact on the environment.

సాక్షి

## 16న సిద్ధార్థ ఆడిటోరియంలో సిన్టిల్లా-5.0



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఈ నెల 16వ తేదీన సిద్ధార్థ ఆడిటోరియంలో కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భౌతికశాస్త్రాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులకు సిన్టిల్లా-5.0 పేరుతో బోధనాంశాలు, సాంస్కృతిక అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని పీబీ సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు చెప్పారు. కళాశాల ఆవరణలోని సెమినార్ హాలులో సిన్టిల్లా-5.0 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. [illegible] కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అధ్యాపకులు, సిన్టిల్లా కార్యక్రమం కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 14/02/2024, Edition: Andhra Pradesh (Andhra Pradesh Main ), Page: 11
Source : https://epaperapp.sakshi.com/

# SCINTILLA 2024




































సాక్షి

నూతన ఆవిష్కరణలపై యువత దృష్టి పెట్టాలి

Date: 17/02/2024, Edition: Andhra Pradesh (Andhra Pradesh Main ), Page: 17
Source : https://epaperapp.sakshi.com/

Department of Physics conducted National Science Day Celebrations 2K24 on the name of SCINTILLA 5.O on 16.02.2024. On the eve of National Science Day celebrations, the Student Association of Physics organized various competitions for Lower class, Higher, and Degree levels. For ages 5-7, Replica (wearing a Scientist dress and explaining their invention), Singing, and dance competitions were conducted. For higher and degree-level students Quiz, Essay writing, guess it, Science Trivia Hunt, EYES (Exhibit your experiment through slides), JAM, Debate, Clay models, Replica (Science models) singing, dancing, Mr. & Miss Scintilla 5.O, fun games were conducted. Around 300 students participated in the event and enjoyed a lot. Prof. Sai Santosh Kumar Raavi, Department of Physics, IIT Hyderabad attended as a chief guest and gave a keynote address. In addressing he suggested how to develop a career in science. Sri J Dhilleswara Rao attended as a Guest of Honour from the Andhra Pradesh Council of Science & Technology (APCOST).

# 49th ANNUAL DAY CELEBRATIONS































# NCC








On the eve of National women's day i.e 145th Birth anniversary of Sarojini Naidu 4 Andhra girls BN organized an event. Several competitions like 1. Essay writing ON "STRONGEST WOMEN IN INDIA " 2.Poster presentation on "WOMEN EMPOWERMENT" 3. Reciting the poetry of sarojini naidu were conducted for cadets. Prizes are distributed by 4 Andhra girls SM sir Subedar Rajpal.

## పీబీ సిద్ధార్థలో ఎన్‌సీసీ సర్టిఫికెట్ పరీక్షలు



పరీక్షల్లో పాల్గొన్న కేడెట్‌లు

**మొగల్రాజపురం, మార్చి 3 :** పీబీ సిద్ధార్థ కళాశాలలో అదివారం ఎన్‌సీసీ సి సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ కళాశాలల క్యాడెట్‌లు వేయి మంది పరీక్షలకు హాజరయ్యారు. డ్రిల్ టెస్ట్, కమ్యూనికేషన్, మ్యాప్ రీడింగ్, వెపన్ టెస్ట్ జరిగాయి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బల్వీందర్ సింగ్, లెఫ్టినెంట్ కల్నర్ రవి సున్‌హరే, రాజేష్ యాదవ్, కల్నల్ సంజీవ్ గుప్తా పర్యవేక్షించారు. లెఫ్టినెంట్ డాక్టర్ రోహిణి కుసుమ, లెఫ్టినెంట్ విజయ్, సబ్ లెఫ్టినెంట్ వెంకటేష్, ఇతర కళాశాలల అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు పర్యవేక్షించారు.

ఈనాడు
epaper.eenadu.net



మాట్లాడుతున్న జల వనరుల నిపుణుడు వరప్రసాదరావు

## నీటిని పొదుపుగా వినియోగిస్తే మేలు

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** భవిష్యత్తులో భూగర్భ జలాలు తగ్గకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, అంతే స్థాయిలో భూమిలో ఇంకేలా చేయాలని జల వనరుల నిపుణుడు అంగద వరప్రసాదరావు అన్నారు. అంతర్జాతీయ ధరిత్రి, నీటి సంరక్షణ దినోత్సవాలను శుక్రవారం పీబీ సిద్ధార్థ కళాశాల గ్రీన్, ఎకో, వాటర్ కన్జర్వేషన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోసం నీరు-యువత పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి, నీరు, భూమి, ఆకాశం, నిప్పు లేనిదే మానవ మనుగడ సాధ్యపడదన్నారు. జలవనరులను ఏ విధంగా సంరక్షించుకోవాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్ సి.జంపాల, స్టూడెంట్స్ క్లబ్ కన్వీనర్ ఐ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Date : 23/03/2024 EditionName : ANDHRA PRADESH PageNo : 09

# ALUMNI MEET 2024









Alumni meet was conducted on 4th February 2024. We conduct an alumni meet frequently and let them interact with each other. It is not only about maintaining a good relationship with the passed-out students makes us feel proud for their achievements.







